
ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
15-12-2024
ఆదివారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 98 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
జయభేరి

## ఆస్పత్రిలో చేరిన అద్వానీ



✍ జయభేరి, న్యూఢిల్లీ, డిసెంబర్ 14:

బీజేపీ సీనియర్ నేత ఎల్కే అద్వానీ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను ఢిల్లీలోని అపోలో ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. కాగా గతంలో కూడా అద్వానీ వృద్ధాప్య సమస్యలతో బాధపడుతూ చాలాసార్లు ఆస్పత్రి పాలయ్యారు. ప్రస్తుతం ఆయన వయస్సు 97 ఏళ్లు. రెండు రోజుల క్రితం అద్వానీ ఆస్పత్రిలో అడ్మిట్ అయ్యారు. ఈ ఏడాది ప్రారంభంలోనూ వృద్ధాప్య సమస్యలతో ఆస్పత్రికి వచ్చారు.దేశ విభజనకు ముందు ప్రస్తుతం పాకిస్థాన్ భూభాగంలోని కరాచీలో 1927 నవంబరు 08న అద్వానీ జన్మించారు. జాతీయ పార్టీకి బీజేపీ నిర్మాణంలో అద్వానీ అత్యంత కీలక పాత్ర పోషించారు. 1980లో బీజేపీ ఆవిర్భావం మొదలుకుని ఆ పార్టీకి సుదీర్ఘ కాలం పాటు అధ్యక్షుడిగా ఆయన సేవలందించారు. 1986 నుంచి 1990 వరకు, 1993 నుంచి 1998 వరకు, 2004 నుంచి 2005 వరకు అద్వానీ బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా పనిచేశారు. 1980 1990 మధ్య కాలంలో బీజేపీని బలమైన జాతీయ శక్తిగా తీర్చిదిద్దడంలో అద్వానీ సఫలీకృతమయ్యారు. 1984లో కేవలం 2 స్థానాల్లో గెలిచిన బీజేపీ.. 1989లో 86 లోక్‌సభ స్థానాల్లో గెలిచింది.1992లో 121 స్థానాలు, 1996లో 161 స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. దేశ స్వాతంత్ర చరిత్రలో తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ నాటి ఎన్నికల్లో రెండో స్థానానికి పడిపోయింది. అయోధ్యలో రామాలయ నిర్మాణం కోసం అద్వానీ చేపట్టిన ఉద్యమం బీజేపీ నిర్మాణానికి ఎంతో దోహదపడింది. 1999 నుంచి 2004 మధ్య కాలంలో నాటి ప్రధాని వాజ్‌పేయి హయాంలో అద్వానా కేంద్ర హోం మంత్రిగా.. ఆ తర్వాత డిప్యూటీ ప్రధానిగా సేవలందించారు. దాదాపు మూడు దశాబ్ధాల పాటు అద్వానీ పార్లమెంటు సభ్యుడిగా సేవలందించారు.

## రేపటి తరానికి.. మంచి భవిష్యత్ ను ఇవ్వాలన్న సంకల్పం నాది

# విద్యార్థులకు రేవంత్ వరాల జల్లు



2 లో



రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాలకు కామన్ డైట్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే.. చర్యలు తప్పవని హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిల్కూరులోని టీజీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్కు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కామన్ డైట్ ప్లాన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. విద్యార్థులపై వరాల జల్లు కురిపించారు. 'పిల్లలకు ఏ కష్టం రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, అధికారులపై ఉంది. ఆ బాధ్యతను మనం గుర్తుంచుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యార్థులను నిర్లక్ష్యం చేయొద్దు. ఫుడ్ పాయిజన్ కారణంగా విద్యార్థిని చనిపోవడం బాధాకరం. డైట్ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే.. బాధ్యులు ఎంతటివారైనా వదిలే ప్రసక్తే లేదు' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## వేల సంఖ్యలో భారతీయులు ఇంటికే!



**అమెరికాలో దాదాపు 18వేల మంది అన్ డాక్యుమెంటెడ్ భారతీయులు ఉన్నారని ఓ నివేదిక పేర్కొంది. ట్రంప్ అధికారంలోకి వచ్చాక అమెరికాలో వీరు కొనసాగడం కష్టమేనని నివేదిక పేర్కొంది.**

డొనాల్డ్ ట్రంప్ మరోమారు అధ్యక్షుడిగా ఎన్నికవ్వడంతో ఆయన మద్దతుదారులు, రిపబ్లికెన్ పార్టీ సభ్యులు సంబరాలు జరుపుకుంటున్నారు. కానీ అమెరికాలో చదువుకుంటున్న, లేదా అగ్రరాజ్యానికి వలసవెళ్లిన ఇతర దేశాల ప్రజలు మాత్రం భయపడుతున్నారు! ఇమ్మిగ్రేషన్‌పై అత్యంత కఠినంగా వ్యవహరించే స్వభావం ట్రంప్‌నకు ఉండటం ఇందుకు కారణం. ఈ నేపథ్యంలో తాజాగా ఒక వార్త బయటకు వచ్చింది. వచ్చే నెలలో ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన అనంతరం, వేల సంఖ్యలో భారతీయులు అమెరికాను విడిచిపెట్టాల్సిన పరిస్థితులు ఏర్పడవచ్చు!

**వేల సంఖ్యలో భారతీయులు ఇళ్లకే..!**

జనవరిలో అధికారంలోకి రానున్న ట్రంప్ ప్రభుత్వం ఇప్పటికే కఠినమైన ఇమ్మిగ్రేషన్ విధానాలను అమలు చేసేందుకు


...మిగతాది 2 లో

# 2029లోనే ఎన్నికలు

✍ జయభేరి, విజయవాడ, డిసెంబర్ 14:

ఒక దేశం, ఒకే ఎన్నిక విధానానికి ఇప్పటికే మద్దతు ప్రకటించామని.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మీడియాతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఈ సందర్భంగా జమిలి ఎన్నికలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జమిలి అమల్లోకి వచ్చినా, ఎన్నికలు జరిగేది 202 9లోనే అని చెప్పారు. వైసీపీ పబ్బం గడుపుకోవడానికి ఏదిపడితే అది మాట్లాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'వైసీపీ నేతలు ప్రజల్లో ఎప్పుడో విశ్వసనీయత కోల్పోయారు. వైసీపీ చేసే నాటకాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం కొనసాగుతోంది. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. వర్సిటీలు, కళాశాలలు, పాఠశాలలతో పాటు ప్రతిచోటా చర్చ జరగాలి. విజన్ 2020 సాకారమైన తీరు నేటి తరం తెలుసుకోవాలి. గత పరిస్థితులను బేరీజు వేస్తే విప్లవాత్మక మార్పులు అందరికి కనిపిస్తున్నాయి' అని చంద్రబాబు వివరించారు.'2047 లోనూ ఇదే పునరావృతం అవుతుంది. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ ఒక రోజు పెట్టి వదిలేసేది కాదు. భవిష్యత్ తరాల బాగు కోసం చేసే ప్రయత్నంలో అందరు భాగస్వామ్యం కావాలి. రేపటి తరం భవిష్యత్తు కోసమే విజన్ 2047. సాగునీటి సంఘాలు, సహకార,

...మిగతాది 2 లో





## ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖల నిర్వహణలో వైఫల్యం

### మాజీ మంత్రి హరీష్ రావు

✍ జయభేరి, హైదరాబాద్:

నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గురుకుల విద్యార్థిని లలావతిని మాజీ మంత్రి హరీష్ రావు, మండలిలో ప్రతిపక్ష నేత ఎల్వోపీ మధుసూదన్ చారి, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ శనివారం పరామర్శించారు. హరీష్ రావు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఈ నెల 10న కిచిడీ తిని 15 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. మంచి ఆసుపత్రికి పంపకుండా హాస్టల్ లో ఉంచి వారికి చికిత్స అందించారు. నాలుగు రోజులు గడించింది.

...మిగతాది 2 లో



## నేటి నుంచే గ్రూప్ 2 పరీక్షలు

- మహిళ అభ్యర్థులకు మంగళసూత్రం గాజులకు పర్మిషన్
- నిమిషం ఆలస్యమైన ఇంటికే..

✍ జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణలో ఆదివారం, సోమవారం గ్రూప్ 2 పరీక్ష నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. 783 పోస్టుల భర్తీకి గ్రూప్ 2 నోటిఫికేషన్ ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇవ్వగా. 5,51,847 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 58 రిజీయన్ కేంద్రాల్లో 1368 పరీక్షా కేంద్రాలను ఎగ్జామ్ నిర్వహణ కోసం ఏర్పాటు చేశారు. డిసెంబర్ 15, 16 తేదీల్లో

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## విద్యార్ధులకు రేవంత్ వరాల జల్లు

'విద్యార్థుల ఫుడ్ విషయంలో వస్తున్న సమస్యలపై స్వయంగా సమీక్షించాను. బిల్లుల సమస్య ఉందని చెప్పారు. అందుకే ఇకనుంచి ప్రతీనెల 10వ తేదీలోపు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు చెల్లిస్తాం. ఒక్కరూపాయి పెండింగ్ లేకుండా రెషిడెన్షియల్ విద్యాలయాలకు బిల్లులు చెల్లిస్తాం. స్వయంగా నేనే దీన్ని మానిటరింగ్ చేస్తా. పెండింగ్ లేకుండా చేస్తా. మహిళా సంఘాలకు విద్యార్థుల దుస్తులు కుట్టే బాధ్యతను అప్పగించాలి. దీనికి సంబంధించి రూ.30 ఛార్జీలను 70 రూపాయలకు పెంచుతాం' అని సీఎం ప్రకటించారు. 'చదువుకునే విద్యార్థుల కోసం మరో కీలక నిర్ణయం తీసుకున్నాం. ఉచితంగా కరెంటు ఉవ్వాలని ఆదేశాలు ఇచ్చాం. ఇప్పటికే రైతులకు ఉచితంగా 24 గంటలు, పేదలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నాం. అందుకే విద్యార్థులకు ఎందుకు ఇవ్వొద్దని.. ఆలోచించాం. రాష్ట్రంలోని ప్రతీ ప్రభుత్వ పాఠశాల, గురుకులాలకు ఉచితంగా విద్యుత్ అందించాలని నిర్ణయించాం. ఒక్క రూపాయి కూడా కరెంట్ బిల్లు చెల్లించొద్దు' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ నుంచి లోకల్ ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎస్సై.. వరకు అందరు అధికారులు హాస్టళ్లను సందర్శిస్తారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తారు. సీఎస్ నుంచి లోకల్ అధికారుల వరకు మీ దగ్గరకు రావాలని ఆదేశాలు ఇచ్చాం. వారిని చూసి మన విద్యార్థులు ఇన్‌స్పైర్ అవుతారు. ఇటీవల ఛార్జీలు పెంచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల హాస్టళ్లలోని దాదాపు 8 లక్షల మంది విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు 200%, డైట్ చార్జీలు 40% పెంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. దీంతో పాటు రాష్ట్రంలోని పాఠశాలలో 667.25 కోట్లతో మౌలిక సదుపాయాలను కూడా ప్రభుత్వం కల్పించింది. హాస్టల్స్ పనితీరును నిరంతరం పర్యేవేక్షించేందుకు ఆకునూరి మురళి అధ్యక్షతన స్టేట్ ఎడ్యుకేషన్ కమిషన్ ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటి హాస్టల్లో మరింత ప్రామాణికమైన ఆహారాన్ని అందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో శనివారం నాడు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం రాష్ట్రంలోని అన్ని గురుకుల సంక్షేమ హాస్టల్లో పర్యటించి పరిస్థితులను స్వయంగా సమీక్షించనుంది.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల తనిఖీల వివరాలు :**

సీఎం రేవంత్ రెడ్డి రంగారెడ్డి వికారాబాద్, హైదరాబాద్ జిల్లాలలోని ఒక సంక్షేమ హాస్టల్ లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లాలోని MJPBCWR JC (బాలికలు) మధిర పాఠశాల, బోనకల్ లో తనిఖీలు నిర్వహించారు. మంత్రులు డి శ్రీధర్ బాబు భూపాలపల్లి జిల్లాలోని MJPBCWR JC(బాలికలు), మైలారం గ్రామం, ఘన్‌పూర్, దామోదర రాజనరసింహ భూపాలపల్లి జిల్లాలోని MJPBCWR JC(బాలికలు), మైలారం గ్రామం, ఘన్‌పూర్ లలో, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం జిల్లాలోని TGTWR JC (బాలికలు), మాదిరిపురం, తిరుమలాయపాలెం, కొండా సురేఖ TGSWR JC(బాలురు), హతనూర, సంగారెడ్డి, పొన్నం ప్రభాకర్ TGSWR JC(బాలుర), షేక్‌పేట, హైదరాబాద్, డి అనసూయ సీతక్క ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండలోని ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలికలు), తుమ్మల నాగేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడం దమ్మపేట మండలం గండుగులపల్లిలోని ఏకలవ్య మోడల్ RI, TWD, జూపల్లి కృష్ణారావు, TGSWR JC(బాలికలు), కొల్లాపూర్, నాగర్ కర్నూలలో తనిఖీలు నిర్వహించారు.

## భారతీయులు ఇంటికే!

ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగానే అమెరికా నుంచి బహిష్కరణను ఎదుర్కొంటున్న 1.45 మిలియన్ల మందిలో దాదాపు 18,000 మంది భారతీయులు ఉన్నారని, వీరందరికి సరైన డాక్యుమెంట్లు లేవని యూఎస్ ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ) వెల్లడించింది. "అన్‌డాక్యుమెంటెడ్ ఇమ్మిగ్రెంట్స్‌ని బహిష్కరించడం ట్రంప్ సరిహద్దు భద్రతా ఎజెండాలో ప్రధానమైనది," అని ఐసీఈ వెల్లడించింది. నవంబర్ 2024లో ప్రచురించిన ఐసీఈ డేటా ప్రకారం 17,940 మంది భారతీయులు ఏజెన్సీ నాన్‌డీటైన్డ్ డాకెట్‌లో జాబితా ఉన్నారు. ఐసీఈ కస్టడీలో లేకుండా, డిపోర్టేషన్ కోసం ఎదురుచూస్తున్న వారు కూడా ఇందులో ఉన్నారు. చాలా మంది డాక్యుమెంట్లు లేని భారతీయులు సంక్లిష్టమైన, సుదీర్ఘమైన న్యాయ ప్రక్రియలో చిక్కుకున్నారు.

**ఆసియాలో 13వ స్థానం..**

అమెరికాలో నివాసముంటున్న అన్‌డాక్యుమెంటెడ్ ఏషియన్ ఇమ్మిగ్రెంట్స్‌లో భారత్ 13వ స్థానంలో ఉందని యూఎస్ తెలిపింది. బహిష్కరణ ప్రక్రియలో సహకరించని 15 దేశాల్లో భారత్ కూడా ఒకటని నివేదిక పేర్కొంది. ఇప్పుడు సరైన చర్యలు తీసుకోవాలని తేల్చిచెబుతోంది. "ఇంటర్వ్యూలు నిర్వహించడం, సకాలంలో ప్రయాణ పత్రాలను జారీ చేయడం, ఐసీఈ లేదా విదేశీ ప్రభుత్వ తొలగింపు మార్గదర్శకాలకు అనుగుణంగా షెడ్యూల్ చేసిన వాణిజ్య లేదా చార్టర్ విమానాల ద్వారా వారి పౌరుల భౌతిక తిరిగి రావడానికి అంగీకరించడం," వంటి చర్యలు తీసుకోవాలని ఐసీఈ ఉదహరించింది. గత మూడేళ్లలో దేశంలోకి అక్రమంగా ప్రవేశించేందుకు ప్రయత్నించిన 90 వేల మంది భారతీయులను అమెరికా సరిహద్దులో అరెస్టు చేశారు. ఈ వలసదారుల్లో సింహభాగం పంజాబ్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ వంటి భారత రాష్ట్రాల నుంచి వస్తున్నట్లు నిపుణులు గుర్తించారు. అమెరికాలో డాక్యుమెంట్లు లేని వలసదారుల్లో ఎక్కువ మంది సరిహద్దులకు దగ్గరగా ఉన్న దేశాలకు చెందినవారని ఐసీఈ నివేదిక నొక్కి చెప్పింది. 2,61,000 మంది డాక్యుమెంట్లు లేని వ్యక్తులతో హోండురాస్ అగ్రస్థానంలో ఉండగా, 2,53,000 మందితో గ్వాటెమాలా రెండో స్థానంలో ఉంది. ఆసియాలో 37,908 మంది అక్రమ వలసదారులతో చైనా అగ్రస్థానంలో ఉండగా, 17,940 మందితో భారత్ 13వ స్థానంలో ఉంది.

## 2029లోనే ఎన్నికలు

ఇతరత్రా ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతున్నాయి. ఈసారి కలెక్టర్ల సదస్సులో ఎన్నో మార్పులు తీసుకొస్తాం' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'సుదీర్ఘ సమీక్షలకు తావివ్వకుండా ప్రశ్నలు, సమాధానాల రూపంలో నిర్వహిస్తాం. ముందుగానే కలెక్టర్లు, ఎస్పీలకు చర్చ అంశాలు పంపి సమాధానాలు కోరతాం. సమయం సద్వినియోగం, మంత్రులు, అధికారుల మధ్య సమన్వయం పెరుగుతుంది. ఆస్పత్రిలో చేరిన అద్వానీ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా. అద్వానీ నాకు దశాబ్దాలుగా అనుబంధం ఉంది. ఆనాడు ఏపీ అభివృద్ధిలో అద్వానీ సహకారం మరువలేనిది' అని చంద్రబాబు కోరారు. జమిలీ ఎన్నికల బిల్లు పెట్టి ఆమోదం తెచ్చుకోవడం ఆసాధ్యమేమీ కాదు. కానీ దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారన్న సస్పెన్స్ కొనసాగుతోంది. కేంద్రం తీసుకురానున్న బిల్లులో జమిలీ ఎన్నికలు పూర్తి స్థాయిలో 2034లో జరుగుతాయని ప్రస్తావించినట్లు తెలుస్తోంది. 2029లో పాక్షికంగా జమిలీ ఎన్నికలకు లైన్ క్లియర్ చేయనున్నారు. ఆ తరువాత ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది.

**వైసీపీ ఇప్పటికే ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయింది...**

మీడియాతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇష్టాగోష్టిలో మాట్లాడుతూ.. 'ఒక దేశం, ఒకే ఎన్నిక విధానానికి ఇప్పటికే మేం మద్దతు ప్రకటించాం. అయితే వైసీపీ పబ్బం గడుపుకోవడానికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతోంది. వైసీపీ నేతలు ఇదివరకే ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయారు. వాళ్ల నాటకాలు చూసి ఏపీ ప్రజలు నవ్వుకుంటున్నారు. ప్రస్తుతంలో ఏపీలో సుస్థిర ప్రభుత్వం కొనసాగుతోంది. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ ను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. విజన్ 2020 సాకారమైన తీరు నేటి తరం తెలుసుకోవాలి. పాఠశాలలు, కాలేజీలు, యూనివర్సిటీలతో పాటు ప్రతిచోటా చర్చ జరగాలని' పేర్కొన్నారు.

## శాఖల నిర్వహణలో వైఫల్యం

అయినా వారు పూర్తి ఆరోగ్యవంతులు కాలేదు. విద్యార్థిని లీలావతిని నిమ్స్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. తోటి విద్యార్థులతో ఆడుతూ, పాడుతూ బడిలో పాఠాలు నేర్చుకోవాల్సిన ఆ చిన్నారి.. మౌనంగా ఇలా నిమ్స్ ఆసుపత్రి బెడ్ పై ఉండటం చూస్తే మనస్సు కలిచివేస్తున్నదని అన్నారు. ఆ విద్యార్థిని త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను. ప్రభుత్వ నిర్లక్ష్యం అభం, శుభం తెలియని గిరిజన బిడ్డకు శాపంగా మారింది. తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగుల్చుతున్నది. వాంకిడి గురుకుల విద్యార్థులకు చికిత్స అందించడంలో జరిగిన వైఫల్యం ఇక్కడ కనిపిస్తున్నది. శైలజ మృతికి ప్రభుత్వం కారణం అయ్యింది. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్లు జరిగి విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నట్టు అని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా కాదు, సొంత జిల్లా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలను సైతం పట్టించుకోని నిర్లక్ష్యపు ముఖ్యమంత్రి ఈ రేవంత్ రెడ్డి. గురుకులల్లో ఫుడ్ పాయిజన్ అభం శుభం తెలియని విద్యార్థులకు శాపం అవుతున్నదని ప్రాణాలను బలిగొంటుందని రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు చెప్పినా అర్థం కావడం లేదు. విద్యా మంత్రి, ఎస్సీ, ఎస్టీ మంత్రి కూడా రేవంత్ రెడ్డి.

# మళ్లీ ఎన్నికలు తప్పవా..!

**దేశంలో రాజకీయ వ్యవస్థ అన్నింటికి ఆటంకంగా మారుతోంది. ఒకప్పుడు చాలా దేశాలకన్నా ముందు ఉన్న మన దేశం.. ఇప్పుడు మాత్రం వెనుకబడింది. దీనికి కారణం రాజకీయాలు.. తరచూ ఎన్నికలు జరగడమే. ఒప్పుడు వెనుకబడిన చైనా.. ఒకే పార్టీ అధికారంలో ఉండడంతో అభివృద్ధిలో దూసుకుపోతోంది. దీంతో మన దేశ అభివృద్ధికి ఆటంకం రాజకీయాలే అని చాలా మంది భావిస్తున్నారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ కూడా దీనినే నమ్ముతున్నారు.**




వన్ నేషన్, వన్ ఎలక్షన్‌ను తెరపైకి తెచ్చారు "వన్ నేషన్ వన్ ఎలక్షన్" అమలు కోసం రాజ్యాంగాన్ని సవరించడానికి కనీసం ఆరు బిల్లులు పాస్ చేయాల్సి ఉంటుందని రాజకీయ నిపుణులు చెబుతున్నారు. అయితే దానికి ప్రభుత్వానికి పార్లమెంటులో మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం ఉంటుంది. పార్లమెంటు ఉభయ సభల్లో ఎన్‌డీఎకు సాధారణ మెజారిటీ ఉన్నప్పటికీ, ఏ సభలోనూ మూడింట రెండొంతుల మెజారిటీ సాధించడం చాలా కష్టతరమైన పనే చెప్పాలి. జమిలి ఎన్నికలకు సంబంధించి గతంలో కోవింద్ కమిటీ సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతోన్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. కేంద్రం జమిలికే మొగ్గు చూపుతుండడంతో దీని కోసం ఉన్న అడ్డంకులన్నీ తొలగించుకునేందుకు సమాయత్తం అవుతోంది. మొత్తం 2 దశల్లో ఎన్నికలు జరగనుండగా.. తొలి దశలో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు.. అవి పూర్తైన 100 రోజుల్లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయి. దీని కోసం దేశవ్యాప్తంగా ఒకే ఓటరు జాబితా ఉపయోగించనున్నారు. జమిలి ఎన్నికలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతోన్న వేళ.. దీనిపై ఏకాభిప్రాయం సాధించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. విస్తృత సంప్రదింపుల కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లుకు సిఫార్సు చేయాలని సర్కారు యోచిస్తున్నట్లు సమాచారం. దీని ద్వారా వివిధ రాష్ట్రాల శాసనసభ స్పీకర్లతోనూ సంప్రదింపులు జరిపేందుకు ప్రభుత్వం ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అన్ని భాగస్వామ్య పక్షాలకు అవకాశం కల్పించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పార్లమెంట్ నుంచి పంచాయతీ వరకూ అన్ని ఎన్నికలనూ ఒకేసారి నిర్వహించడంపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో రూపొందించిన నివేదికను భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ఈ ఏడాది మార్చిలో అందించారు. అనంతరం కోవింద్ కమిటీ ఇచ్చిన సిఫార్సులకు కేంద్ర మంత్రివర్గం ఈ సెప్టెంబరులోనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తాజా పార్లమెంట్ సమావేశాల్లోనే ఈ బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టాలని భావిస్తోన్న ప్రభుత్వం.. తాజాగా కేంద్ర కేబినెట్‌లో ఆమోద ముద్ర వేసింది. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల ప్రతిపాదనలను 30కి పైగా పార్టీలు సమర్థించగా.. కాంగ్రెస్ సహా 15 పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. అయితే, ఈ ప్రతిపాదన ఆచరణాత్మకమైనది కాదని కాంగ్రెస్ పేర్కొంటోంది. తమ పార్టీ జమిలి ఎన్నికలకు మద్దతివ్వడం లేదని, ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలంటే ఎప్పుడు అవసరమైతే అప్పుడు ఎన్నికలు నిర్వహించాలని వాదిస్తోంది. ఇక ఎన్నికల వ్యవయం పెరుగుతుండడంతో నేతలు అక్రమాలు, అవినీతికి పాల్పడుతున్నారు. అడ్డదారులు తొక్కుతున్నారు. ఎన్నికల కోసమే డబ్బులు పోగుచేసుకుంటున్నారు. పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు ఎన్నికయ్యే నేతల్లో చాలా మంది ఇప్పుడు సంపాదనే లక్ష్యంగా పోటీ పాలన సాగిస్తున్నారు. దీంతో రాజకీయాలు కాస్ట్‌లీ అయిపోయాయి. దీంతో నేతలు అవినీతి సొమ్మునే ఎన్నికల్లో ఖర్చు చేస్తున్నారు. 2024 పార్లమెంటు ఎన్నికలు ముగిసిన ఆరు నెలల్లోనే ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగాయి. మరో రెండు నెలల్లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఆ తర్వాత బిహార్, ఆ తర్వాత మరో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఈ పరిస్థితి మార్చాలని మోదీ ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే వన్ నేషన్, వన్ ఎలక్షన్ నిర్వహించాలని నిర్ణయించింది. ఇందుకు ప్రత్యేక కమిటీ వేసి నివేదిక కోరింది. కమిషన్ అన్ని పార్టీలతో చర్చించి నివేదిక అందించింది. తాజాగా వన్ నేషన్, వన్ ఎలక్షన్‌కు కేబినెట్ ఆమోదం లభించింది. ఇక పార్లమెంట్‌లో బిల్లు పాస్ చేయడమే తరువాయి. దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించడానికి రాజ్యాంగం సవరించాల్సి ఉంటుంది. సుమారు 18 సవరణలు అవసరమని కమిషన్ సూచించింది. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు జమిలీ ఎన్నికలే జరిగేవి. కానీ ప్రభుత్వాలు కూలిపోవడం, రాజకీయ అనిశ్చితితో ముందస్తు ఎన్నికలకు వెళ్లడం, ప్రభుత్వాలు రద్దు చేయడం వంటివి జరుగుతున్నాయి. దీంతో ఏ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరుగుతాయో తెలియడం లేదు. ఫలితంగా దీనిని సరిచేయాలంటే 18 రాజ్యాంగ సవరణలు చేయాల్సి ఉంటుంది. ముందు కొన్ని రాష్ట్రాల ప్రభుత్వాల పరిమితిని తగ్గించాలి. రాజ్యసభలోని 245 సీట్లలో ఎన్డీఏకు

**మరో రెండు నెలల్లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఆ తర్వాత బిహార్, ఆ తర్వాత మరో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఈ పరిస్థితి మార్చాలని మోదీ ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే వన్ నేషన్, వన్ ఎలక్షన్ నిర్వహించాలని నిర్ణయించింది. ఇందుకు ప్రత్యేక కమిటీ వేసి నివేదిక కోరింది. కమిషన్ అన్ని పార్టీలతో చర్చించి నివేదిక అందించింది. తాజాగా వన్ నేషన్, వన్ ఎలక్షన్‌కు కేబినెట్ ఆమోదం లభించింది. ఇక పార్లమెంట్‌లో బిల్లు పాస్ చేయడమే తరువాయి. దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించడానికి రాజ్యాంగం సవరించాల్సి ఉంటుంది. సుమారు 18 సవరణలు అవసరమని కమిషన్ సూచించింది. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు జమిలీ ఎన్నికలే జరిగేవి. కానీ ప్రభుత్వాలు కూలిపోవడం, రాజకీయ అనిశ్చితితో ముందస్తు ఎన్నికలకు వెళ్లడం, ప్రభుత్వాలు రద్దు చేయడం వంటివి జరుగుతున్నాయి.**

112, ప్రతిపక్ష పార్టీలకు 85 ఉన్నాయి. మూడింట రెండొంతుల మెజారిటీకి ప్రభుత్వానికి కనీసం 164 ఓట్లు అవసరం. లోక్‌సభలో కూడా 545 సీట్లకు గాను ఎన్డీఏకు 292 సీట్లు ఉన్నాయి. మూడింట రెండు వంతుల మెజారిటీ మార్క్ 364 వద్ద ఉంది. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల విధానం వల్ల సమయం, డబ్బు, శ్రమ వృథా అవుతోందని ప్రభుత్వం కొంత కాలంగా ఏకకాలంలో ఎన్నికలను నిర్వహించాలని ఎన్డీఏ సర్కార్ కంకణం కట్టుకుంది. అంటే.. జమిలి ఎన్నికల పట్ల వైసీపీ సానుకూలంగా ఉన్నట్టు స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలో.. జగన్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే పనిలో పడ్డారు. అటు కేడర్ కూడా గతంలో పోలిస్తే.. కాస్త యాక్టివ్ అయ్యింది. జమిలి ఎన్నికలు జరిగితే తప్పకుండా మేలు జరుగుతుందని వైసీపీ భావిస్తోంది. ఇక టీడీపీ విషయానికొస్తే.. జమిలిపై ఇప్పటివరకు ఆ పార్టీ స్పందించలేదు. అదే సమయంలో.. జమిలి వస్తే ఎంతోకొంత నష్టం జరగొచ్చని ఆ పార్టీ నేతలు భావిస్తున్నట్టు సమాచారం. 2024 ఎన్నికల సమయంలో ఉన్న ఊపు, వైసీపీపై కోపం.. జమిలి ఎన్నికలు జరిగే నాటికి ఉంటుందా అనే చర్చ టీడీపీ వర్గాల్లో జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఒకవేళ బీజేపీ అనుకున్నట్టు జరిగితే.. 2027 మార్చి తర్వాత ఎన్నికలు వచ్చే అవకాశం ఉంది. అప్పటికీ పరిస్థితి ఇలానే ఉంటుందా అని టీడీపీ నేతలు చర్చించుకుంటున్నారు. జమిలి ఎన్నికలకు దేశంలోని 32 పార్టీలు అనుకూలంగా ఉన్నాయి. 15 పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఎదుట 47 పార్టీలు వాదనలు వినిపించాయి. ఇండియా కూటమిలోని పలు పార్టీలు జమిలిని వ్యతిరేకిస్తున్నాయి. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతోపాటే స్థానిక ఎన్నికలనూ నిర్వహించాలని రామ్‌నాథ్ కోవింద్ కమిటీ సిఫార్సు చేసింది. ఇందుకోసం రెండు రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రవేశపెట్టాలని సూచించింది. అయితే స్థానిక ఎన్నికల విషయాన్ని ప్రస్తుతానికి కేంద్రం పక్కనబెట్టింది. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలపై తీసుకొచ్చిన బిల్లులకు ఆమోదం తెలిపింది. దీనికి 50 శాతం రాష్ట్రాలు ఆమోదం తెలపాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. లోకల్ బాడీ ఎన్నికలనూ వాటితో కలిపి నిర్వహించాలంటే రాజ్యాంగ సవరణ, 50 శాతం రాష్ట్రాలు ఆమోదం తెలపాల్సి ఉంటుందని అంటున్నారు. కొన్నిసార్లు అనేక దశల్లో జరిగే రాష్ట్ర ఎన్నికలను నిర్వహించడంలో పోల్ కమీషన్ ఎదుర్కొంటున్న లాజిస్టికల్ సవాలును ఎత్తి చూపుతూ ప్రతిపక్షం ఈ ఆలోచనను సరికాదని విమర్శిస్తుంది. ఆలోచన బాగుంది కానీ ఆచరణ కూడా బాగుండాలి. అనిశ్చితి ఉంటే ఏం చేయాలి, ప్రభుత్వాలు మధ్యలో కూలితే ఏమవుతుంది అన్నది కూడా స్పష్టత ఇవ్వాలి. సంకీర్ణాలు వస్తే పరిస్థితి ఏంటి అన్నది కూడా తెలియాలి. ఇందుకు జనంలో అవగాహన రావాలి. వీటిపైనే వన్ నేషన్ - వన్ ఎలక్షన్ విధానం సక్సెస్ అవుతుందా లేదా అన్నది ఆధారపడి ఉంటుంది.

## నేటి నుంచే గ్రూప్ 2

రెండు రోజుల పాటు, నాలుగు పేపర్ల ఎగ్జామ్ జరగనుంది. డిసెంబర్ 9 నుంచే ఆన్ లైన్ లో హాల్ టికెట్లు అభ్యర్థులకు అందు బాటులో ఉంచారు. మొదటిరోజు పరీక్ష నేడు పేపర్ 1 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు. పేపర్ 2 మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతుంది. రెండో రోజు పరీక్ష డిసెంబర్ 16 సోమవారం పేపర్ 3 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, పేపర్ 4 మధ్యా హ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతుంది. ఒక్కో పేపర్ లో 150 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు ఉంటాయి. సమాధానం రాసేందుకు అభ్యర్థులకు ఓఎంఆర్ షీట్‌ను అందజేస్తారు. గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు 49,843 మంది విద్యాసంస్థల సిబ్బందిని కేటాయించారు. వీరితో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయ సిబ్బంది 1,719 మంది పాల్గొననున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్షకు భారీ బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేయనున్నారు. పరీక్ష నిర్వహణకు 6,865 మంది పోలీసులతో భద్రత కల్పించనున్నారు. సీసీ కెమెరాలతో నిఘాలో పరీక్షలు జరుగుతాయి.

**అభ్యర్థులు గుర్తు పెట్టు కోవాల్సిన నిబంధనలు:**

ప్రతి పేపర్ పరీక్ష ప్రారం భానికి అరగంట ముందే ఎగ్జామ్ సెంటర్ గేట్లు మూసివేస్తారు. ఉద యం 9.30, మధ్యాహ్నం 2.30 కి గేట్లు మూసివేత. ఉదయం 8.30 నుంచి, మధ్యాహ్నం 1.30 నుంచి పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థు లను అనుమతి ఇస్తారు. పరీక్ష హాల్ లోకి బ్లూ ఆర్ బ్లాక్ బాల్ పాయింట్ పెన్, పాస్ పోటో అంటించిన హాల్ టికెట్ తో పాటు ఏదైన ప్రభుత్వ ఫోటో ఐడెంటింటి కార్డు తీసుకొని రావాలి. ఎలక్ట్రానిక్ వస్తువులు, పేపర్లు, అదనపు స్టేషనరీ ని అనుమతించరు. మహిళా అభ్యర్థులకు మంగళ సూత్రం, గాజులు వంటివి మాత్రమే అను మతి ఇస్తారు. ఇతర ఆభరణాలను కూడా అనుమతించరు. షూస్ ధరించిన వారిని పరీక్ష కేంద్రంలోకి అనుమతించరు. పరీక్షా కేంద్రాలను ఒకరోజు ముందుగానే చూసుకొని సరైన సమయంలో ఎగ్జామ్ కేంద్రానికి చేరుకోవాలి.

# బతుకమ్మను కించపరుస్తున్నారు

జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 14.



తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవమైన బతుకమ్మను కించపరుచుతూ మాట్లాడిన రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ నాయకులకు ఏం శిక్ష వేస్తారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సమైక్యాంధ్రను కోరుకున్న కాంగ్రెస్ నేతల వాదనలను ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ నాయకులు కొనసాగిస్తున్నారని కవిత విమర్శించారు. 'వాళ్లు ఎప్పటికీ కాంగ్రెస్ వాదులే కానీ, తెలంగాణవాదులు కాదు. వాళ్లకు కేవలం కాంగ్రెస్ ప్రయోజనాలే ముఖ్యం. తెలంగాణ ప్రయోజనాలు కాని' కవిత స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ కవిత శుక్రవారం నాడు తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ... ఇందిరా గాంధీ, సోనియా గాంధీ బతుకమ్మ ఎత్తుకొని తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ బతుకమ్మ ఎత్తుకొని శుభాకాంక్షలు చెప్పారు. 1978లో ఇందిరా గాంధీ వరంగల్ మహిళలతో కలిసి బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొనడం ఒక మధుర స్మృతి అని ప్రియాంకా గాంధీ ట్వీట్ చేశారు. భారత్ జోడో యాత్రతో తెలంగాణకు వచ్చిన రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డితో పాటు ఇతర నాయకులతో కలిసి బతుకమ్మ ఆడారు. కేవలం ఎన్నికల సమయంలో ఓట్ల కోసం మాత్రం కాంగ్రెస్ నాయకులకు బతుకమ్మ గుర్తుకొస్తుంది. అంటే ఓట్ల కోసం కాంగ్రెస్ నేతలు ఎన్ని ఆటలైనా ఆడుతారు. ఎన్నికల తరువాత బతుకమ్మ ఎవరిదని, తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ ఎందుకు ఉండాలని కాంగ్రెస్ నేతలు పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు ఒళ్లు దగ్గరపెట్టుకొని మాట్లాడాలని' కవిత సూచించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు బతుకమ్మను తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తించారు. అయితే రాష్ట్ర పండుగను అవమానించేలా మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రుల, కాంగ్రెస్ నేతలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏం చర్యలు తీసుకుంటారో, ఏం శిక్ష వేస్తారో చెప్పాలని ప్రశ్నించారు. మంత్రులను, కాంగ్రెస్ నాయకులను ఆంబోతులను వదిలిట్లు తెలంగాణ ఆడబిడ్డలపై మాట్లాడడానికి వదిలిపెట్టారా అన్నది రేవంత్ రెడ్డి చెప్పాలన్నారు.

బతుకమ్మను తాము విశ్వవ్యాప్తం చేయడానికి చూస్తుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని మరుగున పడేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. తెలంగాణ తల్లి రూపాన్ని ఎలా మారుస్తారని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. దేశంలో భరతమాత, మహాత్మా గాంధీ, అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్, పూలే, శివాజీ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వంటి విగ్రహాలు వేల సంఖ్యలో ఉన్నాయి. వాటిని పెట్టాలని ఎవరో జీవో ఇచ్చారని కాదు. అలాగే తెలంగాణ వ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలు వేల సంఖ్యలో ఉన్నాయి. దేశవ్యాప్తంగా పెట్టిన భరతమాత విగ్రహాలకు కేంద్ర ప్రభుత్వం జీవో ఇచ్చిందా ? కానీ తెలంగాణలో మాత్రం ఎవరైనా ఇదే విగ్రహం పెట్టాలి, లేకపోతే పెడితే కేసులు పెడుతామని ప్రభుత్వం గెజిట్ చేసింది. తెలంగాణ తల్లిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం గెజిట్ ఇవ్వడం చాలా దారుణం అని వ్యాఖ్యానించారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో, BRS ఆధ్వర్యంలో వేల సంఖ్యలో తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించుకుంటాం అన్నారు. అధికారిక చిహ్నం నుంచి చార్మినార్ ను, కాకతీయ కళాతోరణాన్ని తొలగించే ప్రయత్నం సీఎం రేవంత్ రెడ్డి చేశారు. కానీ ఎవరు బుద్ధి చెప్పడంతో ఆ ఆలోచనను విరమించుకున్నట్లు కనిపిస్తున్నారు. అబద్దాలు చెప్పడంలో సీఎం రేవంత్ రెడ్డి గోబెల్స్ ను మించిపోయారు. ఏపీకి అక్రమంగా నీళ్లు మళ్లించడానికి జీవోలు జారీ చేసిన ఆదిత్యానాథ్ దాస్ ను తెలంగాణ సాగునీటిపారుదల శాఖ నియమించడం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతున్న సాంస్కృతిక విధ్వంసం, తెలంగాణ తల్లి రూపం మార్చడంతో పాటు అధికారిక వేడుకల్లో తెలంగాణ పాటలు కాకుండా వేరే పాటలు పాడించడంపై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో డిసెంబర్ 14న సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు కవిత ప్రకటించారు. ఈ సమావేశంలో కవులు, కళాకారులు, మేధావులు, రచయితలు, ప్రొఫెసర్లు, ఆయా రంగాల ప్రముఖులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు మద్దతు తెలిపిన ప్రతాప్ రెడ్డి

జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 14 :




సిద్దిపేట కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అబద్ధపు అసత్యభామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి సర్కార్. సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు ఇచ్చిన సమాన పనికి సమాన వేతనంతో పాటు వారి క్రమబద్ధీకరణ హామీని వెంటనే రేవంత్ రెడ్డి అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చేతకానిపక్షంలో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే టీ తాగే సమయంలో కాఫీ తాగే సమయంలో మీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి మాట తప్పడని మండిపడ్డారు. దాదాపు 365 రోజులు గడుస్తున్న లక్ష కాఫీలు తాగినా కానీ రేవంత్ రెడ్డి ఉద్యోగులకు ఇచ్చిన మాటను మాత్రము నిలబెట్టుకోలేదని అన్ని సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఉద్యోగుల పట్ల మాట చెప్పారని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది సంవత్సరం గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో, ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమైందని తెలిపారు. మొన్నటికి మొన్న ఆశా వర్కర్లు రోడ్డు ఎక్కారన్నారు. నేడు సర్వ శిక్షణ ఉద్యోగస్తులు సమ్మెలు చేయడం కాంగ్రెస్ అసమర్థ ప్రభుత్వానికి సిగ్గుచేటని ఎద్దేవా చేశారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రభుత్వము ఏర్పడగానే ఉద్యోగులకు జీతాలను పెంచిందని గుర్తు చేశారు.గతంలోని కేసీఆర్ ప్రభుత్వం కరోనా వచ్చి రెండు సంవత్సరాల కాలంలో రాష్ట్ర ఆదాయం తగ్గిన కూడా ఉద్యోగులను అన్ని విధాలుగా వేతనాలను పెంచి గౌరవించిందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల వల్ల సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగస్తులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల కలెక్టరేట్ లో ముందు దాదాపు 19,500 మంది సమ్మె చేస్తున్న కనీసం కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డికి చీమకుట్టినట్లు కూడా లేదని వంటేరు ప్రతాపరెడ్డి ఆరోపించారు.ప్రజల్ని నమ్మించి ఎలా మోసం చేయాలో రేవంత్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే సంవత్సరం కాలంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి గత కేసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్లు మాత్రమే భర్తీ చేశారని తెలిపారు. ఒక్క నోటిఫికేషను కూడా కొత్తది వేయలేదన్నారు.

ఒక్క ఉద్యోగాన్ని కూడా కొత్తగా భర్తీ చేయాలని అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వమని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వ విధాలాల వలన తీరు వలన యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఉద్యోగస్తులు బాధపడుతున్నారని తెలంగాణ రాష్ట్రం సమస్యల సుడిగండంలోకి రేవంత్ రెడ్డి నెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మార్పు అంటే తెలంగాణ రాష్ట్రం ధర్నాలతో రాస్తారోకోలతో సమ్మెలతో దద్దరిల్లుతోందని ఇదేనా రేవంత్ రెడ్డి తీసుకు వచ్చిన మార్పుని ప్రశ్నించారు.బిఆర్ఎస్ పార్టీ తరఫున పూర్తి సంఘీభావం ఉద్యోగస్తులకు ఉంటుందనీ భరోసాని ఇచ్చారు.కార్యక్రమంలో కొండపాక మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, సర్వ శిక్ష అభియాన్ సంఘ అధ్యక్షులు బాలకృష్ణ, కర్ణాకర్, నవీన్ కుమార్, ఉద్యోగస్తులు తదితరులు ఉన్నారు.



## పార్టీలో కొత్త శక్తిని నింపేలా కృషి చేయాలి

జయభేరి, మేడిపల్లి :

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనరల్ సెక్రటరీగా ఎన్నికైన అసర్ల మౌనిక బీరప్పకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, టీపీసీసీ సెక్రటరీ సరిత. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ సంస్కారాలు, యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో యూత్ కాంగ్రెస్ యొక్క ప్రాముఖ్యతను వారు వివరించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన అసర్ల మౌనిక బీరప్ప గారు పార్టీకి మరింత సేవచేయాలని, యువతను ప్రేరేపించడంతో పాటు పార్టీలో కొత్త శక్తిని నింపేలా కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, ఆసర్ల బీరప్ప, మల్లికార్జున్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో గురుకులాలు నిర్వీర్యం

- సీఎం రేవంత్ రెడ్డి చొరవతో విద్యార్థులందరికీ రుచికరమైన భోజనం
- గజ్వేల్ కోసం మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి



జయభేరి, గజ్వేల్ డిసెంబర్ 14 :

ప్రభుత్వ గురుకులాల్లో హాస్టల్లో చదువుతున్న విద్యార్థులందరికీ సీఎం రేవంత్ రెడ్డి చొరవతో రుచికరమైన భోజనం అందిస్తున్నట్లు గజ్వేల్ ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల్లో సంక్షేమ హాస్టల్లలో ఒకే ఫుడ్ మెనూ అమలు చేయగా, గజ్వేల్ బాలుడు ఎడ్యుకేషన్ హబ్ లోని బీసీ ఎస్సీ హాస్టల్లో ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి విద్యార్థులకు భోజనం వడ్డించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గురుకులాలు సంక్షేమ హాస్టల్లో నిర్లక్ష్యానికి గురైయ్యాయన్నారు. పేద విద్యార్థిని విద్యార్థులు చదివే గురుకులాలు, హాస్టల్లో సరైన వసతులు, భోజనం అందించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందుల పాలయ్యారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా గురుకులాలు హాస్టల్ల ప్రక్షాళన చేపట్టిందన్నారు. గురుకులాలు హాస్టల్లోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తుందన్నారు. దీనిలో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా అన్ని గురుకులాలు హాస్టల్లో ఒకే విధమైన ఫుడ్ మెనూ ద్వారా రుచికరమైన, శక్తివంతమైన ఆహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. నెలలో నాలుగు వారాల పాటు వారానికో విధంగా ఫుడ్ మెనూ అమలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. విద్యాశాఖలో భవిష్యత్తులో మరింత అభివృద్ధి జరుగుతుందని ఏఎంసీ చైర్మన్ వంటేరునరేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ఎంపీడీవో ప్రవీణ్, ఏఎంసి డైరెక్టర్ కర్ణాకర్ రెడ్డి యాదయ్య మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుఖేందర్ రెడ్డి జంగం రమేష్ గౌడ్ ఆంజనేయులు సాంఘిక సంక్షేమాధికారి కవిత, ప్రవీణ్ కుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కనీస వేతనాల సలహా మండలి నియామకాన్ని పునః సమీక్షించాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్

జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 14 :

రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా కనీస వేతనాల సలహా మండలిని నియమిస్తూ విడుదల చేసిన జీవో నెంబర్ 21 ని పునః సమీక్షించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్ చేసినారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా కనీస వేతనాల సలహా మండలిని నియమిస్తూ ఆ జీవో లో ఐదుగురు కార్మిక సంఘాల తరఫున, ఐదుగురు యాజమాన్యాల తరఫున, ఇద్దరు స్వతంత్రుల తరఫున మొత్తం పన్నెండు మంది అభ్యర్థులతో కమిటీ వేసిందని ఈ కమిటీలో ఐఎన్టియుసి ఏఐటియుసి కార్మిక సంఘాలకు మాత్రమే ప్రాతినిధ్యం కల్పించి మిగతా కార్మిక సంఘాలను విస్మరించి కమిటీ వేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.కేంద్ర కార్మిక సంఘం గా కార్మికుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను, కార్మికుల హక్కుల రక్షణ కోసం అనేక పోరాటాలను నిర్వహిస్తున్న సిఐటియు కార్మిక సంఘం నకు మరియు ఇతర కార్మిక సంఘాలకు కమిటి లో చోటు కల్పించకుండా కమిటీ వేయడాన్ని సిఐటియు తరఫున నిరసన తెలియజేస్తున్నామని అన్నారు కార్మికుల హక్కుల సాధన కోసం దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు చేస్తూ తెలంగాణ రాష్ట్రంలోని 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్ రంగాలలో కనీస వేతనాల సవరణ చేయాలని అనేక సంవత్సరాలుగా సిఐటియు పోరాటం చేస్తున్నదని అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మూడు దఫాలుగా కనీస వేతనాల సలహా మండలి నియామకంలో సిఐటియు కు ప్రాతినిధ్యం వుండేదని అన్నారు కనీస వేతనాల సమస్య పట్ల, కార్మికుల సంక్షేమం పట్ల గత ప్రభుత్వమైన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైన యజమానులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదని ఈ చర్యను బట్టి అర్థమవుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల పట్ల కార్మిక సంఘాల పట్ల వారి వైఖరిని మార్చుకొని సరిదిద్దుకోవాలని లేనిపక్షంలో భవిష్యత్తులో కార్మికుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించినారు.

## గుడిలో మహిళపై తొమ్మిది మంది అత్యాచారం

జయభేరి, భువనేశ్వర్, డిసెంబర్ 14:

అస్సాంలోని గౌహతి ప్రాంతంలో దారుణంలో వెలుగులోకి వచ్చింది. బోరాగఢ్‌లో ఓ మహిళపై తొమ్మిది మంది సామూహిక అత్యాచారం చేశారు. దీనికి సంబంధించిన వీడియో వాట్సప్ గ్రూపులలో వైరల్ కావడంతో పోలీసులు కేసు నమోదు చేసి తొమ్మిది మంది అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నవంబర్ 17న నిజారాపార్ ప్రాంతంలోని దుర్గ గుడి సమీపంలో మహిళపై తొమ్మిది సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. డిసెంబర్ 12న వాట్సాప్ గ్రూపులలో వైరల్ కావడంతో పోలీసులు కేసు నమోదు చేసి నిందితులు కుల్దీప్ నాథ్(23), బిజయ్ రాభా(22), పింకుదాస్(18), గగన్ దాస్(21), సౌరవ్ బోరో(20), మినాల్ రాభా(19) ఆరుగురిని అరెస్టు చేశారు. మిగిలిన ముగ్గురు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

## విద్యారంగానికి ప్రాధాన్యం

జయభేరి, మేడిపల్లి :




పీర్జాదిగూడ నగరపాలకసంస్థ మేయర్ అమర్ సింగ్ తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ & జూనియర్ కాలేజ్ ఆహ్వానం మేరకు బండి కన్వెన్షన్ వద్ద జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. మేయర్ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను వారికి కల్పిస్తున్న మౌలిక సౌకర్యాలను క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులతో కలిసి పరిశీలించారు. తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ పరిసరాలు, శుభ్రతను పరిశీలించిన అనంతరం, మేయర్ విద్యార్థులతో మాట్లాడారు. మేయర్ తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు అందే సౌకర్యాల ప్రమాణాలు పాటించేలా, పఠన శక్తి, సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి, అనంత్ రెడ్డి, సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి, సాంబిరెడ్డి, భరత్ కుమార్, శశీ మోహన్ గుప్తా, తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ & జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, స్టాఫ్ మెంబెర్స్ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## అన్నోజిగూడ ప్రాథమిక పాఠశాలలో అదనపు గది ప్రారంభం



- కీ.శే. బోయపల్లి నర్సమ్మ సత్తిరెడ్డి జ్ఞాపకార్థం అదనపు గది

జయభేరి, ఘట్కేసర్ :

పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ ప్రాథమిక పాఠశాలలో కీశే. బోయపల్లి నర్సమ్మ సత్తిరెడ్డి జ్ఞాపకార్థం అదనపు గదినీ ప్రారంభించిన ఘట్కేసర్ రైతు సహకార సంఘం బ్యాంకు మాజీ వైస్ చైర్మన్ బోయపల్లి మల్లారెడ్డి. శనివారం పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ ప్రాథమిక పాఠశాల సొంత నిధులు అంచనా వ్యయం 8లక్షల 50వేలతో నిర్మించినఅదనపు గదినీ ప్రారంభించరు. అలాగే పాఠశాలకు రంగులు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, కౌన్సిలర్లు గోంగాళ్ళ మహేష్, రవీందర్ గౌడ్, ప్రధానోపాధ్యాయురాలు దొండి బాయి, ఘట్కేసర్ రైతు సహకార సంఘం బ్యాంకు మాజి డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డీ, నాయకులు నల్ల వెల్లి శేఖర్ ముదిరాజ్, సామల బుచ్చిరెడ్డి, అబ్బవతిని నరసింహా, ఆకిటి బల్ రెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్, సుర్వి శ్రీనివాస్, బోయపల్లి అచ్చిరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, రఘురాం రెడ్డి, పోలగొని వెంకటాస్వామి గౌడ్, కాసుల దానయ్య, కొంతం అంజి రెడ్డి, నల్లా వెల్లి రమేష్ ముదిరాజ్, తౌర్యా నయక్ కొంతం శంకర్ రెడ్డి, రంరెడ్డి, రంసింగ్ నాయక్, యట్టాల్ రెడ్డి, బిక్కు నాయక్, చిన్నా శంకర్ గౌడ్, నరసింహా రెడ్డి, KM రెడ్డి, జితేందర్ నాయక్, రదరం యాదగిరి, శ్రీశైలం, కిషన్ నాయక్, గణేష్ గౌలికర్, యంజల శంకర్ గౌడ్, అంజాద్, బద్రి, ప్రభాకర్, లక్ష్మణ్, రాఘవేందర్, తిలక్, సంతోష్ నాయక్, శ్రీధర్ గౌడ్, కమ్ముల ప్రశాంత్, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, మున్సిపల్ సిబ్బంది, పాటశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువకుడిపై దాడి.. ఆసుపత్రిపాలు

జయభేరి, ఉప్పల్:



ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధి రామంతపూర్ లోని లక్ష్మీ శ్రీకాంత్ నగర్ కాలనీ లో గంజాయి బ్యాచ్ హల్చల్ చేసింది. శుక్రవారం రాత్రి ఓ కుటుంబాన్ని బెదిరిస్తూ ఆ కుటుంబంలోని భరత్(30) అనే యువకునిపై విచక్షణ రహితంగా దాడి చేసింది గంజాయి బ్యాచ్. పోలీసుల అదుపులో అజయ్ అనే వ్యక్తి వుండగా మరో వ్యక్తి ఇబ్రహీం పరారీలో ఉన్న ట్లు సమాచారం..

## జ్యోతిబాపులే లో డైట్ మెనూ ఆవిష్కరణ



జయభేరి, వర్గల్, డిసెంబర్ 14:

మహాత్మ జ్యోతిబాపూలె మహిళ డిగ్రీ కళాశాలలో శనివారం డైట్ మెనూ ఆవిష్కరణ మహోత్సవానికి ఆర్డీవో చంద్రకళ, ఎమ్మార్వో బాలరాజు విచ్చేసి డైట్ మెనూ నీ ఆవిష్కరించారు. ఈ మెనూలో ఎంతమంది విద్యార్థులకు ఎంత ఆహారం ఇవ్వాలో కూడా ప్రతిదీ పేర్కొనడం జరిగింది.కళాశాల ప్రధాన అధ్యాపకులు గడ్డం భాస్కర్ రావు పిల్లల సమస్యలను పరిష్కరిస్తామని తల్లితండ్రులతో ముఖాముఖి మాట్లాడారు. తల్లిదండ్రులు కూడా పిల్లల సమస్య గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో ఉప ప్రధాన అధ్యాపకులు పి గోవిందరావు, ఏటిపి ఉమా మహేశ్వరి వివిధ శాఖల అధ్యాపకులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



జయభేరి, మార్కుక్, డిసెంబర్ 14 :

మర్కుక్ మండలం నరసన్నపేట గ్రామంలో ఏంబరి సంగయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించారు. శనివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 13000, ఆర్థిక సహాయం అందజేసిన తాజా మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి, ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ ఏంబరి సంగయ్య మృతి బాధాకరమని వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా మాజి జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం 5000, తాజా మాజీ ఎంపిటిసి నరేందర్ రెడ్డి 3000, అలాగే నా వంతుగా 5000 మొత్తం 13000 మృతుని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని, మృతుని కుటుంబానికి ప్రభుత్వం సహాయం అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, భాస్కర్, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.



# సాయిబాబా ఆలయంలో దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలు

- యజ్ఞశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

**జయభేరి, డిసెంబర్ 14:**

మూడుచింతలపల్లి మండలం ఉద్దేమర్రి గ్రామంలోని సాయిబాబా ఆలయంలో దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా హోమం జరిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా యజ్ఞశాల ను ఎమ్మెల్యే ప్రారంభించారు. దత్తాత్రేయ జయంతి వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే మల్లారెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులుమల్లేష్, ఉద్దేమరి గ్రామ మాజీ సర్పంచ్ అనురాధ రవి, మూడుచింతల పల్లి మాజీ సర్పంచ్ జాం రవి, మాజీ ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు, సీనియర్ పార్టీ నాయకులు వంగ వెంకట్ రెడ్డి మాజీ వార్డ్ సభ్యులు నవీన్ , మధు, సురేష్ , కార్యకర్తలు అనుబంధ కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.



# రాజిమార్గం రాజమార్గము

- కొట్టుకుంటే ఒకరు గెలిస్తే.. రాజీ పడితే ఇద్దరు గెలుస్తారు..
- జాతీయ లోక్ అదాలత్ లో 896 కేసులు పరిష్కారం
- మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి.ప్రియాంక



**జయభేరి, గజ్వేల్ డిసెంబర్ 14 :**

గజ్వేల్ కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగిన క్రిమినల్ కేసులు బ్యాంక్ కేసులు అన్ని కలిపి దాదాపు 896 కేసులు పరిష్కారం జరిగినవని మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి బి.ప్రియాంక తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీయే రాజమార్గమని చిన్న చిన్న సమస్యలతో కక్షలు పెంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఇటువంటి కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవడం మార్గమని, లోక్అదాలత్ ఎంతో ప్రయోజనకరమని చెప్పారు. లోక్ అదాలత్ లో వెలువరించిన తీర్పు తుది తీర్పు అన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఉచితంగా న్యాయసహాయం పొంది సమస్యను పరిష్కరించుకోవాలని చెప్పారు. క్షణికావేశంలో చిన్న తప్పులు చేసి అనవసరంగా భవిష్యత్తును పాడు చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పని చేయడం వల్ల చిన్న చిన్న కేసులు సులభంగా పరిష్కరించవచ్చని చెప్పారు. పోలీసు, రవాణా, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్ అధికారులు సహకరించడం ద్వారా అనేక కేసులు సులభంగా పరిష్కారమవుతాయని చెప్పారు. లోక్ అదాలత్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు నాంది పలకాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రసిక్యూటర్ శంకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పాండరి, న్యాయవాదులు, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులు, మండల్ లీగల్ సర్వీస్ సిబ్బంది నరసింహ్మాచారి, నరేష్, జ్యోతేంద్రనాథ్, కనకయ్య, కోర్టు సిబ్బంది పోలీసు సిబ్బంది వివిద బ్యాంక్ సిబ్బంది తదీతరులు పాల్గొన్నారు.

# 38వ మండల పూజ మహోత్సవ పోస్టర్ రిలీజ్



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో 38వ మండల పూజ మహోత్సవం కార్యక్రమం సందర్భంగా దేవాలయ గౌరవాధ్యక్షులు శ్రీ చిలువేరు చంద్రమౌళి గురుస్వామి, ఆలయ పెండ్కర్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 38వ మండల పూజ మహోత్సవ పోస్టర్ రిలీజ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చిలివేరి చంద్రమౌళి గురు స్వామి మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన మండల పూజ మహోత్సవము, 22వ తేదీన స్వామి వారి ఊరేగింపు 23వ తారీకు మహా పడిపూజ కార్యక్రమం నల్లగొండ జిల్లాలోనే అత్యంత వైభవంగా నిర్వహించబడును కావున అయ్యప్ప స్వాములు అయ్యప్ప భక్తులు దేవరకొండ నియోజకవర్గం ప్రజలు వేలాది సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము అయ్యప్ప స్వామివారి యొక్క కృపకు పాత్రులు కాగలరని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించగలరు అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి సోమ నరేందర్, గోపర్ల శ్రీను చిలుకూరు భద్రయ్య, బెల్దే శ్రీనివాస్, కుంభం శ్రీనివాస్ గౌడ్ ,నారాయణ దాసు చండీశ్వర్ ,జల్దా భాస్కర్, నేనావత్ పాండు, కర్నాటి మణిదీప్ తదితర అయ్యప్ప గురుస్వాములు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

- విజ్ఞాన భారతి పాఠశాలలో ఇన్వెస్టిట్యూర్ సేరోమని, రైడ్ టూ సేఫ్టీ వర్క్ షాప్
- విద్యార్థుల తల్లిదండ్రులకు హెల్మెట్లు అందచేత - ఏసిపి వేంకట్ రెడ్డి



**జయభేరి, డిసెంబర్ 14:**

విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ లక్ష్య సాధన కొరకు పాటు పడాలని మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ కె. వెంకట్ రెడ్డి సూచించారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాలిటీ లోని శ్రీ విజ్ఞాన భారతి హైస్కూల్లో జరిగిన ఇన్వెస్టిట్యూర్ సెరోమనీ, రైడ్ టూ సేఫ్టీ వర్కుషాప్ కార్యక్రమానికి ఏసీపీ ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులకు పలు సలహాలు సూచనలు చేశారు. అంతకు ముందు ట్రాక్స్ రోడ్ సేఫ్టీ ఎన్జీవో సహకారంతో విద్యార్థులకు



, వారి తల్లిదండ్రులకు హెల్మెట్లను అందచేశారు. అదే విధంగా వారిచే బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఏసిపి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు వ్యాయామం, యోగా అలవాటు చేసుకోవాలని అన్నారు. ఇక విద్యార్థులు తమ తల్లిదండ్రులతో పాటు పెద్దలను గౌరవించడం నేర్చుకోవాలని సూచించారు. పిల్లల ఉన్నత భవిష్యత్తు కోసం తమ తల్లిదండ్రులు పడే కష్టాన్ని గుర్తించి నప్పుడే విద్యార్థుల బాధ్యత ఏంటో తెలిసి వస్తుందన్నారు. ఇక విద్యార్థులు సెల్ ఫోన్లతో సమయాన్ని వృధా చేయకుండా విలువైన సమయాన్ని చదువు కోసం కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట రెడ్డి, శామీర్‌పేట సీఐ శ్రీనాథ్, ట్రాఫిక్ ఎస్ఐ హనుమాన్ గౌడ్, పాఠశాల కరెస్పాండెంట్ జి.హనుమంత రెడ్డి, ట్రాక్స్ సొసైటీ రోడ్ సేఫ్టీ ఎన్జీఓ రాజేష్, పాఠశాల ప్రిన్సిపాల్ బి. జంగారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వంశీ గౌడ్, ప్రధానోపాధ్యాయురాలు జి. సంగీత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు మీరెందుకు న్యాయం చేయలే..!

రైతులను నట్టేట ముంచింది బిఆరెస్ పార్టీ

ఎకరాకు రూ కోటి కి అమ్మి రైతుకు పది లక్షలు ఇచ్చారు



**జయభేరి, వర్గల్, డిసెంబర్ 14 :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరమైనప్పటికీ టిజిఐఐసి రైతులకు న్యాయం జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వారిని పట్టించుకోవట్లేదని అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాపరెడ్డి ని భూములు కోల్పోయిన వర్గల్, అవుసులోన్పల్లి, తండా గ్రామాలకు చెందిన రైతులు విమర్శిచారు. అప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల భూములు బలవంతంగా లాక్కున్నది 2020 సంవత్సరంలో అయితే ప్రభుత్వం మారింది 2023 డిసెంబర్ లో అప్పటి వరకు మీరెందుకు రైతులకు న్యాయం చేయలేకపోయారని తెలిపారు.రైతుల జీవితాలను కుల్లగొట్టి రోడ్డున పడేసిన చరిత్ర టిఆర్ఎస్ పార్టీదని ఇప్పుడు రైతుల కోసం మాజి ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ప్రభుత్వం రాకముందుకు ఆరు నెలలు రైతు దీక్ష పేరుతో ప్రభుత్వం పై కొట్లాడారు. అప్పుడు రైతులకు ఎలాంటి న్యాయం చేయాలని ఆలోచన అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వానికి లేదని అదే విధంగా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ నాయకుల దాహానికి బలి అయిపోయిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో అయినా న్యాయం చేయాలని ఈ కంపెనీలు నిర్మాణం అవుతున్న స్థలంలో దీక్ష చేస్తున్న రైతుల దగ్గరికి కలెక్టర్ ఆర్డిఓ ఎమ్మార్వో లను పిలిచి మాట్లాడి అందరు రైతులకు ప్లాట్లు ఎకరాకి ఒక లక్ష పదివేల రూపాయలు చొప్పున ఇప్పిస్తానని ఒప్పుకొని రైతుల కష్టపడుతున్న వ్యక్తి తుంకుంట నర్సారెడ్డి అన్నారు.ఇప్పుడు అధికారం కోల్పోవడంతో మీ బూటకపు మాటలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేయొద్దని మీరు చేసిన మోసం మర్చిపోలేదని ఇక మిమ్మల్ని నమ్మే ప్రసక్తి లేదని బూటకపు మాటలు మానుకోమని ప్రతాప్ రెడ్డిని విమర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూములు కోల్పోయిన రైతులు గుర్రాల యాదయ్య, కోడిగుడ్ల శివయ్య, చిందం కిష్టయ్య, నరసయ్య, మల్లయ్య, గోవర్ధన్, బ్యాగరి నర్సింలు, నర్సింలు, నానాపురం నర్సింలు, సత్తయ్య, డేగల కృష్ణ, మరియు భూములు కోల్పోయిన రైతులు మరియు సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొన్నాల రాజశేఖర్ రెడ్డి, వర్గల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి, మాజి ఎంపిపి మోహన్,నాయకులు గోవర్ధన్ రెడ్డి, నందు,కిషన్ గౌడ్, అయ్యాగల్ల ఎల్లయ్య పొన్నాల నర్సారెడ్డి, తూముకుంట చింటూ, అశోక్ గౌడ్, వెంకట యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పలు గురుకులాలు, వసతి గృహాలను తనిఖీ

- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**జయభేరి, దేవరకొండ :**



దేవరకొండ నియోజక వర్గంలోని కొండమల్లేపల్లి మండలంలోని చెన్నారం గేట్ వద్ద ఉన్న ట్రైబల్ గురుకుల (బాలికల) పాఠశాలలో,దేవరకొండ మండల పరిధిలోని కొండభీమనపల్లి వద్ద ఉన్న బీసీ వెల్ఫేర్ (బాలుర)పాఠశాలలో, దేవరకొండ మండల పరిధిలోని పెంచికల్ పహాడ్ లో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ (బాలికల) గురుకుల పాఠశాలలు, హాస్టల్ లు తనిఖీ చేసి,ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలు 40%శాతం పెంచిన అనంతరం విద్యార్థులకు అందుతున్న బోజన , ఇతర సౌకర్యాల గురించి విద్యార్థులతో నేరుగా మాట్లాడిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. గురుకుల హాస్టల్ లో భోజనం సరిగ్గా పెడుతున్నారా, బోధన సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. క్రమశిక్షణ, అంకుఠిత సాధన లక్ష్యంతో చదువులు పూర్తిచేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మాణానికి కూడా ప్రభుత్వం శ్రీకారం చూట్టింది అని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ఏర్పాటు వంటి వినూత్న కార్యక్రమాలు విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య, పాఠ్యేతర మౌలిక సదుపాయాలు అందించడంలో నిబద్ధతను చూపుతున్నాం అన్నారు. ప్రస్తుతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టల్లో మరింత నాణ్యమైన ఆహారాన్ని అందించడంతోపాటు మెరుగైన విద్య బోధనా అవకాశాలను పెంపొందించడానికి సర్కార్ ప్రయత్నిస్తోందని ఎమ్మెల్యే అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారం అందించానే ఉద్దేశ్యంతో మెస్ కాస్మోటిక్ చార్జీలు 40% శాతానికి పెంచడం అదేవిధంగా సన్నబియ్యం అందించడం ద్వారా పిల్లలు హర్షిస్తున్నారని అన్నారు. ఆహార భద్రతను నిర్ధారించడానికి, ఆహార కాలుష్యం మరియు ఆహార వల్ల కలిగే అనారోగ్యాలను నివారించడానికి సంస్థాగత యంత్రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం రాష్ట్ర స్థాయి, సంస్థ స్థాయిలో ఆహార భద్రత కోసం టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసింది అన్నారు. పాఠశాల పరిసరాలను శుభ్రం చేయాలని అధికారులను సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలలో ప్రతి ఒక్కటి అమలు చేస్తూ, అప్పుల ఊబీలో ఉన్న రాష్ట్రాన్ని మెరుగు పడే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే బాలు నాయక్ పేర్కొన్నారు. అనంతరం కొండమల్లేపల్లి మండలంలోని చెన్నారం గేట్ వద్ద ఉన్న ట్రైబల్ గురుకుల (బాలికల) పాఠశాల విద్యార్థులు త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్నారు అని విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ బృందం వారు ఎమ్మెల్యే నీ కోరగా వెంటనే స్పందించి, బోర్ వెల్ వాహననికి పిలిచినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు , ఉపాధ్యాయ బృందం వారు ఎమ్మెల్యేని ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, కొండమల్లేపల్లి మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి,మాజి వైస్ ఎంపీపీ కాసార్ల వేంకటేశ్వర్లు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూనూస్,యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,RDO రమణా రెడ్డి,RCO బాల్ రాం నాయక్,ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి,విజేందర్ రెడ్డి, నాటరాజు, ఎంపిడిఓ బాలరాజు,RWS AE లింగం,మాజి ఎంపీటీసీ జగన్,లాలు నాయక్, మాజి సర్పంచులు రాములు నాయక్,సత్యం, భీమ్ సింగ్, బాల్ సింగ్,రాములు, యువజన కాంగ్రెస్ పిఏ మండల అధ్యక్షులు రమేష్ నాయక్,యువ నాయకులు బాబు రామ్ నాయక్,ప్రిన్సిపాల్ లు శారధ, కళ్యాణి,విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మహేంద్ర హిల్స్ గురుకులంలో మంత్రి ఉత్తమ్ కుమార్



**జయభేరి, సికింద్రాబాద్:**

మహేంద్ర హిల్స్ లోని గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాల, వసతి గృహాన్ని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కంటోన్మెంట్ శాసనసభ్యుడు శ్రీ గణేష్ ఆకస్మికంగా సందర్శించారు. గురుకుల పాఠశాలలో నూతనంగా కామన్ డైట్ మెనూ ను ప్రారంభించారు. అనంతరం గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి ఉత్తమ్ పాఠశాల మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం 25 లక్షల రూపాయలు ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తును బంగారు మాయం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. 8 సంవత్సరాల తర్వాత డైట్ మెనూ చార్జీలు 40 శాతం పెంచినట్లు, కాస్మోటిక్ కోసం 200 శాతం పెంపొందించినట్లు తెలిపారు. డైట్ మెనూ కాస్మెటిక్స్ పెంపు మూలంగా ప్రభుత్వానికి 470 కోట్ల అదనపు భారం పడుతుందని వెల్లడించారు. గురుకులాలతోపాటు ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్లో విద్యార్థులకు పౌష్టిక బలవర్ధక ఆహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు.



# బిఆర్ఎస్ గురుకుల బాటతో కాంగ్రెస్ ప్రభుత్వానికి చలనం

- ప్రభుత్వం సంక్షేమ పాఠశాలలను సంక్షోభ పాఠశాలలుగా మార్చి
- బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులు ఎవరెస్టు వంటి శిఖరాలను అధిరోహిస్తే .. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆసుపత్రి బెడ్లను ఎక్కించారు
- పదేళ్ల కేసీఆర్ పాలనలో గురుకుల విద్యాలయాల్లో సీట్ల కోసం పోటీ .. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆసుపత్రిలో బెడ్ల కోసం పోటీ
- గురుకులాల మొక్కుబడి సందర్శన కాదు.. ఆ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- మంది మార్భలంతో దండయాత్ర చేయకండి గురుకుల సమస్యలను తీర్చాలి
- బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ

**జయభేరి, దేవరకొండ :**

బిఆర్ఎస్ గురుకుల బాటతో కాంగ్రెస్ ప్రభుత్వానికి చలనం రావడం జరిగింది అని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ..... కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పాఠశాలలను సంక్షోభ పాఠశాలలుగా మార్చడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు.సామాన్య విద్యార్థుల్లో భయాందోళనలు, తల్లిదండ్రులలో ఆవేదన రేపారు అని అన్నారు.పాఠాలు చెప్పే చోట పాము కాట్లతో విద్యార్థుల ప్రాణాలు పోయాయి అని తెలిపారు.బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులు ఎవరెస్టు వంటి శిఖరాలను అధిరోహిస్తే .. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆసుపత్రి బెడ్లను ఎక్కించారు అని గుర్తు చేశారు.పదేళ్ల కేసీఆర్ పాలనలో గురుకుల విద్యాలయాల్లో సీట్ల కోసం పోటీ .. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆసుపత్రిలో బెడ్ల కోసం పోటీ పడ్డారు అని ఆరోపించారు.దొంగలు పడ్డ ఆరు నెలలకు అన్నట్టు ఇప్పుడు గురుకులాల బాటపట్టారు అని ఆయన అన్నారు.గురుకులాల మొక్కుబడి సందర్శన కాదు .. ఆ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు.ఫోటోలకు పోజులు ఇవ్వడం కాదుపట్టెడు పనికొచ్చే బువ్వ పెట్టి పొట్టలు నింపలి అని కోరారు.కెమెరాల ముందు హంగామా చేసుడు కాదుగురుకుల బిడ్డల గుండెచప్పుడు వినలి అని తెలిపారు.మంది మార్భలంతో దండయాత్ర చేయకండి గురుకుల సమస్యలను తీర్చే ప్రయత్నం చేయాలి అని కోరారు.

# కీసర బాలికల పాఠశాలను తనికి చేసిన ఐఏఎస్ అధికారి మకరంద

**జయభేరి, మేడ్చల్:**

కీసర బాలికల పాఠశాలను ఐ ఏ ఎస్ అధికారి మకరంద తనిఖీ చేసారు. అయనకు విద్యార్దులు ఘనంగా స్వాగతం పలికారు. అయన పాఠశాల గదులు, వంట శాల. డారిమెట్రీలను పరిశీలించారు. వంటశాల తనిఖీల్లో భాగంగా వంట గదిలో ఈగలు వస్తున్నాయి. ఈగలు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి అని ప్రిన్సిపాల్ కి సూచించారు. అనంతరం జ్యోతి రావు పులేకు నివాళర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యాలయాల్లో డైట్ మరియు కాస్మెటిక్ చార్జీలు పెంచిన కార్యక్రమాన్ని ఆవిష్కరించారు.ఈ సంధర్భంగా అయాన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డైట్ కార్యక్రమాన్ని తన చేతుల మీదగా కీసరలో ప్రారంభించడం ఆనందదాయకమని గురుకూలలలో పౌష్టిక ఆహారాలను అందించడం తో విద్యార్థి విద్యార్థినులు ఆరోగ్యకరంగా ఉంటారని ఆయన అన్నారు . విద్యార్థులు నృత్యాలతో అలరించారు.

# గురుకులాలకు ప్రభుత్వం పెద్దపీట

■ రేవూరి ప్రకాశ్ రెడ్డి

జయభేరి, పరకాల డిసెంబర్ 14:




కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గురుకులాలకు కల్పిస్తున్న వసతులలో డైట్ అండ్ కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభ కార్యక్రమంను శనివారం దామెర మండలం ఒగలాపూర్ లోని సైలాన్ బాబా దర్గా సమీపంలోని మహాత్మ జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల&కళాశాల యందు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. నూతన డైట్, కాస్మోటిక్ లకు సంబంధించిన మెనూ ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం పాఠశాలలోనీ డైనింగ్ హాల్, ల్యాబ్, వంటగది, క్రీడా ప్రాంగణాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రభుత్వం అందిస్తున్న నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీల వివరాలను తెలిపేలా బ్యానర్లను ప్రతి గురుకుల హాస్టల్ లో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలనీ, మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలన్నారు. ప్రతి గురుకుల విద్యాసంస్థ పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పెంచిన డైట్ చార్జీలకు అనుగుణంగా విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన పౌష్టిక ఆహారాన్ని తప్పనిసరిగా అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం గురుకుల హాస్టల్ విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలను, కాస్మోటిక్ చార్జీలను విద్యార్థినులకు 275, విద్యార్థులకు రూ 200 కు పెంచిందని అన్నారు. గురుకుల విద్యార్థుల కోసం పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందన్నారు. అన్ని కులాల పేద విద్యార్థులకు మెరుగైన వైద్య కల్పనే లక్ష్యంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కలిగిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యం, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, గురుకుల హాస్టల్ విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందిస్తుందన్నారు. గురుకుల పాఠశాలాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని, పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తెలియజేయాలి అన్నారు. గత ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకోలేదని, బిఆర్ఎస్ నాయకులు కావాలనే గురుకుల పాఠశాలపై విమర్శలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ సంక్షేమ గురుకుల పాఠశాలలకు పెద్ద పీట వేస్తుందని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు.
ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసి, విద్యార్థులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని, ఉపాధ్యాయులు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు.



# చుక్కలు చూపిస్తున్న మర్డర్ కేసు

జయభేరి, వరంగల్, డిసెంబర్ 14:

వరంగల్ నగరంలో హర్రర్ సినిమా తరహాలో జరిగిన ఓ మర్డర్ కేసు పోలీసులకు చుక్కలు చూపిస్తోంది. ఓ వృద్ధురాలిని దారుణంగా హతమార్చిన దుండగులు, సాక్ష్యాధారాలు దొరక్కకుండా జాగ్రత్త పడగా... కేసును చేధించేందుకు పోలీసులు తలలు పట్టుకోవాల్సి వస్తోంది. ఇప్పటికే వంద మందికిపైగా అనుమానితులను విచారించినా ఫలితం లేకపోవడంతో ఏడాదైనా వృద్ధురాలి మర్డర్ కేసు మిస్టరీగానే మిగిలిపోయింది. ఈ ఘటన జరిగి ఏడాది అవుతున్న నేపథ్యంలో స్థానికుల్లో ఇప్పుడిదే చర్చ నడుస్తోంది.వరంగల్ ట్రై సిటీలోని కాజీపేట రహమత్ నగర్ కు చెందిన కన్నె విజయ(68) వడ్డీ వ్యాపారం నిర్వహిస్తుండేది. ఆమె భర్త భద్రయ్య అంతకు ఆరు సంవత్సరాల కిందటే చనిపోగా, విజయ తన కొడుకు కన్నె వీరఅశోక్ ఇంట్లో ఉంటూ వడ్డీల వ్యాపారం నడిపిస్తుండేది. ఈ క్రమంలో 2023 డిసెంబర్ 14న ఉదయం 10 గంటల ప్రాంతంలో ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయిన విజయ ఆ తరువాత కనిపించకుండా పోయింది. సాయంత్రమైనా ఇల్లు చేరకపోవడంతో ఆమె కొడుకు, ఇతర కుటుంబ సభ్యులు రాత్రి 12.30 గంటల వరకు చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికారు. అయినా ఫలితం లేకపోవడంతో ఇంటికి చేరుకున్నారు.ఈ క్రమంలో అర్ధ రాత్రి 2 గంటల ప్రాంతంలో వారి ఇంటికి కొద్ది దూరంలోని మరో గల్లీలో కుక్కలు విపరీతంగా మొరగడం మొదలు పెట్టాయి. ఒక్కసారిగా కుక్కల శబ్ధం కావడంతో అనుమానం వచ్చిన విజయ కొడుకు వీరఅశోక్, ఇతర కుటుంబ సభ్యులంతా కుక్కల వైపు పరుగులు తీశారు. దీంతో వారికి తమ ఇంటి వైపు ఉన్న ఓ స్ట్రీట్ లైట్ కింద డెడ్ బాడీ కనిపించింది. విజయ మృతదేహం అర్ధనగ్నంగా ఉండగా, ఆమె జాకెట్ కొద్దిదూరంలో ఉన్న డ్రైనేజీ వద్ద రక్తంతో తడిసి ఉంది. విజయ తల వెనుక భాగంతో పాటు కుడి చేతి మధ్య వేలు కూడా పగిలిపోయి ఉన్నాయి. ఆమె ఒంటిపై ఉండాల్సిన రెండు తులాల బంగారం కనిపించకపోవడంతో బంగారం కోసమే ఆమెను హతమార్చి ఉంటారని అనుమానాలు వ్యక్తమయ్యాయి.విజయను హతమార్చిన దుండగులు ఎలాంటి ఆధారాలు చిక్కకుండా చాలా జాగ్రత్త పడ్డారు. డిసెంబర్ 14న ఉదయం విజయ ఇంటి ముందు నుంచి బయటకు వెళ్లిపోగా, ఆ దృశ్యాలు ఆ మార్గంలోని ఓ ఇంటి సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. కానీ ఆమెను హత్య చేసిన దుండగులు ఎలాంటి సీసీ కెమెరాలు లేని, విజయ ఇంటి వెనకవైపు ఉన్న గల్లీ నుంచి వచ్చి డెడ్ బాడీని పడేసి వెళ్లిపోయారు. దీంతో ఆ కాలనీ వ్యవస్థ గురించి తెలిసిన వ్యక్తులే ఈ దారుణానికి పాల్పడి ఉంటారనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. అంతేగాకుండా విజయను హత్య చేసిన దుండగులు ఆమె ఒంటిపై రక్తపు మరకలు లేకుండా తుడిచేశారు. పోలీస్ డాగ్ స్క్వాడ్ కూడా వాసన పసిగట్టకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతోనే మర్డర్ జరిగిన అనంతరం పోలీస్ శునకాలు ఘటనా స్థలాన్ని పరిశీలించినా ఫలితం లేకుండా పోయిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.వడ్డీ వ్యాపారం చేసే విజయ హత్యకు గురి కావడంతో ఆమె వద్ద అప్పు తీసుకున్న వారెవరైనా ఈ హత్య చేసి ఉంటారా అనే అనుమాలు వ్యక్తమయ్యాయి. అంతేగాకుండా పాత కక్షలు, కుటుంబ పరిస్థితులపై కూడా పోలీసులు ఆరా తీసి, మొత్తంగా ఈ కేసులో వంద మందికిపైగా విచారణ జరిపారు. అయినా అసలు ఆమెను చంపింది ఎవరు.. ఎందుకు చంపారనే విషయాలపై మాత్రం క్లారిటీ రాలేదు.నగల కోసం చంపిన వ్యక్తులు మృతదేహాన్ని సీసీ కెమెరాలు లేని మార్గంలో తీసుకు రావడానికి వారికి ఎవరైనా సహకరించారా.. ఆధారాలు దొరకకుండా జాగ్రత్త పడ్డారంటే చంపింది ప్రొఫెషనల్సా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. సంచలనం కలిగించిన పెద్ద పెద్ద కేసులనే రోజుల వ్యవధిలో పరిష్కరించి ఎవర్ విక్టోరియస్ గా పేరుగాంచిన వరంగల్ పోలీసులు విజయ మర్డర్ కేసును సాల్వ్ చేయకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాజీపేట పోలీసులు విజయ మర్డర్ కేసును నీరుగారుస్తున్నారనే విమర్శలు వినిపిస్తుండగా, ఒక క్రైమ్ సినిమా తరహాలో జరిగిన ఈ హత్య కేసు మిస్టరీ ఎప్పుడు వీడుతుందో.. అసలు దోషులుగా ఎవరు తేలుతారో చూడాలి.

# ఎస్టీ బాయ్స్ హాస్టల్ పిల్లలతో కలిసి భోజనం చేసిన కుడా ఛైర్మన్

జయభేరి, హన్మకొండ, డిసెంబర్ 14:



గురుకుల విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు రాష్ట్రప్రభుత్వం కల్పిస్తున్న వసతులు డైట్ అండ్ కాస్మోటిక్స్ పైన చార్జిలు పెంచిన సందర్భంగా సంగెం మండల కేంద్రం లోని గురుకుల ఎస్టీ బాయ్స్ హాస్టల్ లో పిల్లలు తల్లితండ్రుల సమావేశంలో అధికారికంగా పాల్గొన్న కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి. అనంతరం పాఠశాల ఆవరణంలోని వంట గది, బాత్ రూములు, పిల్లల కోసం చేస్తున్న వంటలను పరిశీలించారు.
విద్యార్థులకు వడ్డించనున్న అన్నం, కూరలను పరిశీలించి నాణ్యత లోపం లేకుండా చూసుకోవాలని, ఆహార పదార్థాల్లో నాణ్యత లోటు ఉంటే చర్యలు తప్పవన్నారు. పిల్లలు వారి తల్లి తండ్రులతో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ బోధన ఎలా ఉందని, ఎలాంటి ఆహారం అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. పేరెంట్స్ మీటింగ్ నిర్వహిస్తున్నారా అని ఆరా తీశారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే ప్రిన్సిపాల్, కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని, ప్రభుత్వం డైట్ అండ్ కాస్మోటిక్ చార్జీలను పెంచిందని, విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు, విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు ధైర్యం ఇచ్చి ఏమైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు.
భవిష్యత్తులో గ్రీన్ ఛానల్ ద్వారా మెస్ చార్జీలు చెల్లిస్తామన్నారు. విద్యార్థులకు బట్టలు, పుస్తకాలు అన్ని రకమైన కిట్లు అందిస్తున్నామని, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల్లో మెరుగైన సౌకర్యాలు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రానున్న పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థుల నుండి మంచి రిజల్ట్స్ సాధించేలా ప్లాన్ చేయాలని, పిల్లలకు మంచి ఆహారం, వసతి సదుపాయాలు కల్పించాలని, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపిడివో, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పరకాల పట్టణాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా మారుస్తా..

■ రేవూరి ప్రకాశ్ రెడ్డి

జయభేరి, పరకాల, డిసెంబర్ 14:



పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు రూ ఐదు కోట్ల రూపాయలతో శనివారం నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పరకాలను ఎడ్యుకేషనల్ హబ్ గా డెవలప్ చేస్తానని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరయిందని, ఇండోర్ స్టేడియం, నూతన లైబ్రరీ ఏర్పాటు చేస్తానన్నారు. విద్యార్థుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, అలాగే ఇప్పటికే రెసిడెన్షియల్ స్కూల్ లకు 40 శాతం డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచామని అన్నారు. అన్ని కులాల పేద విద్యార్థులకు మెరుగైన వైద్య కల్పనే లక్ష్యంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కలిగిస్తుందన్నారు. పేద విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యా నాణ్యమైన విద్యను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. డిగ్రీ కళాశాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, వచ్చే విద్యా సంవత్సరంలో తరగతులు ప్రారంభం చేయుటకు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.

# కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ గురుకులాలు

■ సోదా రామకృష్ణ

జయభేరి, పరకాల, డిసెంబర్ 14:




శనివారం పరకాల పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల ఆత్మకూర్(మాతృశ్రీ స్కూల్ పరకాల) లో జరిగిన తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన గురుకులాల బాట కార్యక్రమంలో బాగంగా కామన్ డైట్ మెనూ చార్జీల తెలంగాణ ప్రభుత్వం విద్యార్థినీ, విద్యార్థులకు పెంచిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ మాట్లాడుతూ బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన సిద్ధాంతం ప్రకారం సమీకరించు బోధించు పోరాడు అని ఆయన బాటలో విద్యార్థిని, విద్యార్థులు అందరూ అదే బాటలో నడుచుకొని భావితరాలకు ఉన్నత విద్య అభ్యసించి ముందుకు సాగే విధంగా నడుచుకోవాలని, అలాగే గురుకులాల విద్యార్థిని, విద్యార్థులను ప్రతిభావంతులను చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ప్రభుత్వం లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తక్కల్లపల్లి స్వర్ణలత, పరకాల మండల ఎంఈఓ రమాదేవి , మున్సిపల్ కౌన్సిలర్స్ నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, పసుల లావణ్య రమేష్, మార్క ఉమా రఘుపతి గౌడ్, ఏకు రాజు, మార్కెట్ డైరెక్టర్ బొమ్మకంటి రుద్రమదేవి చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకులు జూపాక కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

■ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

జయభేరి, పరకాల, డిసెంబర్ 14:

శనివారం సంగెం మండలం బిక్కోజి నాయక్ తండా గ్రామానికి చెందిన 70 మంది బిఆర్ఎస్ నాయకులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోనికి స్వచ్ఛందంగా చేరుతున్నారని అన్నారు. పాత, కొత్త అనే తేడా లేకుండా రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలిపారు.

# ఏసిపిని సన్మానించిన కాటన్ ఇండస్ట్రీస్ యజమాన్యం




జయభేరి, పరకాల, డిసెంబర్ 14:


తెలంగాణ కాటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి శనివారం పరకాల పట్టణంలో ఉన్న కాటన్ జిన్నింగ్ మిల్లులను సందర్శించడం జరిగింది. అనంతరం పరకాల నూతన ఏసిపిగా పదవి బాధ్యతలు చేపట్టిన సతీష్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. వారితోపాటు పరకాల ధనలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్ యజమాని యర్ర రామన్న, హనుమాన్ కాటన్ ఇండస్ట్రీస్ యజమాని బాపూరావు ఉన్నారు.

# వైభవంగా హరిహర పుత్ర అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం



జయభేరి, దేవరకొండ :

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో చిలువేరు చంద్రమౌళి గురు స్వామి, పెండ్కర్ నాగేశ్వర్ రావు గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం కన్నుల పండగ గా నిర్వహించినారు. అభిషేకం, అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాలు నిర్వహించినారు. చింతపల్లి యాదగిరి గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి భక్తి పాటలు అందరి భక్తులకు ఎంతో ఆకర్షించినాయి. అభిషేక దాత రాచమల్ల వెంకటేశ్వర్లు (ఆర్వి టి) మహా పడిపూజ దాత సోమ నరేందర్ స్వామి, అన్న ప్రసాద దాతలు లకుమారపు మల్లయ్య స్వామి, గుండా రాజారావు స్వామి, పూల దాతలు బండారు అశోక్ శోభ, గోవిందు సైదులు (సిద్దు) దాతలు ఇంత మంచి కార్యక్రమం కు సహకరించిన దాతలకు రాచమల్ల వెంకటేశ్వర్లు(ఆర్వి టీ) కృతజ్ఞతలు తెలియజేసినారు. కలుశం ను వేలంపాటలో 1,00,116 రూపాయలకు కలశమును బెల్దే శ్రీనివాస్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయం అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి కొత్త సుబ్బారావు , మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, వాసవి కళ్యాణ మండప అధ్యక్షులు వాస వెంకటేశ్వర్లు, ఉప్పల శ్రీనివాసులు (చంటి) నీల సంజీవ్ కుమార్ కర్నాటి పురుషోత్తం బెల్దే శ్రీనివాస్, బెజవాడ శేఖర్ , సముద్రాల వేణు తదితరులు పాల్గొన్నారు.



# మోహన్ బాబుపై కఠిన చర్యలు తీసుకోవాలి

■ ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ డిమాండ్

జయభేరి, మేడిపల్లి:

జల్పల్లి ఫామ్ హౌస్ లో టీవీ9 రిపోర్టర్ రంజిత్ పై జరిగిన దాడి ఘటనలో సినీ నటుడు మోహన్ బాబును వెంటనే అరెస్టు చేసి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యులు మేడిపల్లి ఎస్సై శ్యామ్ రాజ్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఉమ్మడి మేడిపల్లి మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నోముల నరసింహారెడ్డి,చింతకింది లక్ష్మీపతి మాట్లాడుతూ సమాజంలో నాలుగో పిల్లర్ గా ఉన్న మీడియా జర్నలిస్టుపై మోహన్ బాబు దాడికి పాల్పడడం హేయమైన చర్యగా అభివర్ణించారు. గత కొంతకాలంగా మంచు కుటుంబంలో జరుగుతున్న వివాదాలను పరిష్కరించుకోవాలి కానీ వార్త వెళ్లిన వారిపై దాడులకు పాల్పడడం సరికాదని అన్నారు మీడియా పట్ల దురుసుగా ప్రవర్తించిన,దాడులకు పాల్పడిన వారి పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకువచ్చి అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మార్గం మహేశ్, నీలగిరి ప్రవీణ్ రావు,మామిడి ఆంజనేయులు,బక్కురి నరేశ్, వెల్మలపల్లి చిరంజీవి,కుందారపు ప్రభాకర్,ఎండి రహీం తదితరులు పాల్గొన్నారు.




# తర్వాత బాలీవుడ్‌లోకి..

గ్లోబల్‌స్టార్ ప్రియాంక చోప్రా ప్రస్తుతం హాలీవుడ్ ప్రాజెక్ట్‌స్‌తో బిజీగా ఉంది. 'ది స్కై ఈజ్ పింక్' (2019) తర్వాత ఆమె మరే హిందీ సినిమాలో నటించలేదు. ప్రియాంకచోప్రా ఇక పూర్తిగా బాలీవుడ్‌కు దూరం కానుందనే వార్తలు కూడా వినిపించాయి. ఈ నేపథ్యంలో ఓ హాలీవుడ్ పత్రికకు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో హిందీ చిత్రసీమలోకి పునరాగమనంపై ప్రియాంక చోప్రా ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. 'వచ్చే ఏడాది తప్పకుండా బాలీవుడ్ సినిమా చేయబోతున్నా. ఖాళీ సమయాల్లో ముంబయికి విచ్చేసి ఇక్కడి దర్శకుల స్క్రిప్ట్స్ వింటున్నా. మంచి కథతో హిందీ ప్రేక్షకుల్ని పలకరిస్తా' అని ప్రియాంకచోప్రా పేర్కొంది. ఇదిలా వుండగా ప్రియాంకచోప్రా, అలియాభట్, కత్రినాకైఫ్ ప్రధాన పాత్రల్లో ఫరాన్‌అక్తర్ దర్శకత్వంలో 'జీలే జరా..' చిత్రం మూడేళ్ల క్రితం మొదలై మధ్యలో ఆగిపోయింది. ప్రియాంక చోప్రా హాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉండటం వల్ల డేట్స్ ఇష్యూస్‌తో ఆ సినిమా ఆగిపోయిందని బాలీవుడ్‌లో ప్రచారం జరిగింది. ఈ వార్తలపై ప్రియాంకచోప్రా స్పందిస్తూ 'వాటిలో ఏమాత్రం నిజం లేదు. ఆ సినిమా ఎందుకు ఆగిపోయిందో మీరు నిర్మాణ సంస్థను అడిగితే బాగుంటుంది' అని సమాధానమిచ్చింది. దాదాపు ఐదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ప్రియాంకచోప్రా బాలీవుడ్ సినిమా సన్నాహాల్లో ఉండటం ఆసక్తికరంగా మారింది.





## డీజే టిల్లు భామ టైసన్ నాయుడు

టాలీవుడ్ యువ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఈ చిత్రాల్లో ఒకటి టైటిల్ రోల్‌లో నటిస్తోన్న టైసన్ నాయుడు. భీమ్లానాయక్ ఫేం సాగర్ కే చంద్ర దర్శకత్వం వహిస్తున్నాడు. డీజే టిల్లు భామ నేహా శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా బర్త్ డే సందర్భంగా విషెస్ తెలియజేస్తూ కొత్త లుక్ విడుదల చేశారు మేకర్స్. సూపర్ కూల్ గ్లామరస్ లుక్‌లో మెరిసిపోతున్న స్టిల్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. 14 రీల్స్ బ్యానర్‌పై రామ్ ఆచంట–గోపి ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే లాంచ్ చేసిన టైసన్ నాయుడు టైటిల్, ఫస్ట్ లుక్, గ్లింప్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. యాక్షన్ ప్యాక్‌డ్ గ్లింప్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ చిత్రంలో బెల్లంకొండ డీఎస్పీగా కనిపించబోతున్నట్టు గ్లింప్స్ హింట్ ఇచ్చేసింది. బెల్లంకొండ పోలీసాఫీసర్‌గా నటించిన రాక్షసుడు సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి హిట్‌గా నిలిచింది. ఇప్పుడు మరోసారి ఖాకీ చొక్కా వేసుకోబోతుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.

# పుష్పరాజ్.. ఖైదీ నెంబర్ 7697..
## జైల్లో ఉన్న అల్లు అర్జున్ ఏం చేశారంటే.!

సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట కేసులో నటుడు అల్లు అర్జున్ అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. శుక్రవారం అరెస్ట్ అవ్వడంతో చంచల్‌గుడా జైలుకు తరలించగా.. హైకోర్ట్ మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది. అయితే విడుదలకు సంబంధించి ఫార్మాలిటీస్ పూర్తికాకపోవడంతో నైట్ అంతా జైలులోనే గడిపాడు అల్లు అర్జున్. అయితే జైలులో ఉన్న అల్లు అర్జున్‌కి అధికారులు ఎలాంటి వసతి కల్పించారు. బన్నీ ఎలా ఉన్నాడు అనే దానిపై ఆసక్తికర అంశాలు వెలుగుచూశాయి. అల్లు అర్జున్‌ని చంచల్‌గుడాలోని వీఐపీ బ్లాక్ ఉంచినట్లు తెలుస్తుంది. ఇక జైలులో ఉన్న అల్లు అర్జున్‌కు అండర్ ట్రయల్ ఖైదీగా యూటీ 7697 నంబర్‌ను అధికారులు కేటాయించారు. రాత్రంతా మంజీరా బ్యారక్‌లోని బ్లాక్ 1లో అల్లు అర్జున్‌ని ఉంచగా.. తెల్లవారేవరకు అల్లు అర్జున్ నిద్రపోకుండానే గడిపినట్లు తెలుస్తుంది. అల్లు అర్జున్ పడుకునే ముందు జైలు సిబ్బంది రగ్గు దుప్పటి ఇచ్చినట్లు సమాచారం. అయితే వీటిని తిరస్కరించి అల్లు అర్జున్ నేలపైనే పడుకున్నట్లు.. ఇక జైలులో ఉన్నంత సేపు అధికారులతో తప్ప ఎవరితో బన్నీ మాట్లాడలేదని తెలుస్తుంది. రాత్రి జైలులో అధికారులు భోజనం అందించగా.. కొంచెం తిని పక్కన పెట్టినట్లు తెలుస్తుంది. ఉదయం 5.45 గంటలకు బన్నీని జైలు నుంచి బయటకు తీసుకువచ్చి.. విడుదలకు సంబంధించి ఫార్మాలిటీస్ పూర్తిచేసినట్లు.. ఉదయం 6.39 గంటలకు విడుదల చేసినట్లు సమచారం.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com